క్లుప్తంగా

నేడు పోలురాధా ఎడ్ల పోటీలు

చినగంజాం: మండలంలోని కడవకుదురు గ్రామంలో గంగమ్మతల్లి తిరునాళ్ల సందర్భంగా కృష్ణయాదవ్ యూత్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి (జూనియర్ విభాగం) పోలురాధా ఎడ్ల పోటీలు నేటి బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్నట్లు యూత్ కమిటీ సభ్యులు తెలిపారు. బరువు 1.5 క్వింటాళ్లు కలిగి ఉండాలని, 10 నిమిషాల సమయంలో పోటీ ఉంటుందని, పోటీలు డ్రా పద్ధతిలో నిర్వహిస్తామని చెప్పారు. 21వ తేదీ ఉదయం 10 గంటల్లోపు డ్రా తీస్తారని, రూ.1000 డిపాజిట్ చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. విజేతలకు వరుసగా ఏడు బహుమతులు అందజేస్తారని చెప్పారు. వివరాలకు 72073 29287, 72075 00381 నంబర్లను సంప్రదించాలని వారు కోరారు.

స్వయం సహాయక గ్రూపులకు రుణం


డ్వాక్రా మహిళల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణవేణి

మార్టూరు: మార్టూరు మండలంలోని 5991 మంది స్వయం సహాయక గ్రూపు మహిళలకు 2023–24 ఆర్థిక సంవత్సరానికి రూ.74 కోట్ల రుణ సహాయం అందించనున్నట్లు ఎంపీడీవో టీ కృష్ణవేణి అన్నారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఎనిమిది గ్రామ సచివాలయాల పరిధిలోని రుణ అర్హత కలిగిన లబ్ధిదారులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అర్హత కలిగిన లబ్ధిదారులు రుణం కోసం దరఖాస్తు చేసుకొని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రాజారత్నం, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు సత్కారం


విద్యార్థులను సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయ సిబ్బంది

చినగంజాం: పదిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ప్రభుత్వం విద్యార్థులను జగనన్న ఆణిముత్యాల పేరుతో సత్కరిస్తుండగా కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వడ్లమూడి అనూష 549 మార్కులు సాధించి మొదటి స్థానం సాధించగా రూ.3 వేలు, అనంత చంద్రిక 547 మార్కులు సాధించి రెండో స్థానం సాధించగా రూ.2 వేలు, కంపిరి అజయ్ కుమార్ 540 మార్కులు సాధించి మూడో స్థానం సాధించగా రూ.1000 వేయి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం హెలెన్‌రూత్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరిచేందుకు చర్యలు


సమస్యలు తెలుసుకుంటున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి


అధికారులతో మాట్లాడుతున్న ఆమంచి

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి

పర్చూరు (చినగంజాం): గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచేందుకు అధికారులు చర్యలు తీసుకొని ప్రజారోగ్యాన్ని కాపాడాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పేర్కొన్నారు. మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని కొల్లావారిపాలెం, పెద్దివారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇన్‌చార్జ్‌గా కొల్లావారిపాలెం గ్రామానికి మొదటగా వచ్చిన ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన వైఎస్సార్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని మంచినీటి చెరువును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన కొల్లావారిపాలెం ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రభుత్వ పథకాలను గురించి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. పర్యటనలో భాగంగా ఆయన గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. మురుగు నీరు నిలిచి ఉండటాన్ని గమనించి ఆయన అధికారులను ప్రశ్నించారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను వెంటనే బాగు చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని సమస్యలను సత్వరం పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాలను నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోలా సరస్వతి, ఎంపీటీసీ ఏల్చూరి చంద్రమేరి, కారంచేడు ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, జంగల ఆనందకుమార్, బిల్లా అశోక్, పెద్దివారిపాలెం సర్పంచ్ అప్పయ్యచౌదరి, కోలా రామకృష్ణ, కుక్కపల్లి నాగేశ్వరరావు, పర్చూరు గ్రామ ఉపసర్పంచ్ గాదె సురేష్, ఉప్పలపాటి అనిల్, ఉప్పుటూరు సర్పంచ్ తిరుమలేశ్వరరావు, నూతలపాడు సర్పంచ్ కాకర్లమూడి చిన్నయ్య, మండల కో ఆర్డినేటర్ ముప్పాళ్ల రాఘవ, గోరంట్ల శివకుమారి, నాగమణి, నారయకులు కోట హరిబాబు, అడపా సుధాకరరెడ్డి, గోరంట్ల నాగేశ్వరరావు, దగ్గుబాటి రామకృష్ణ, కొల్లా శ్రీహరి, కొల్లా రవి, కొల్లా రామకృష్ణ, షేక్ కాలేషా తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, కొల్లావారిపాలెం కార్యదర్శిరాజయ్య, ఏపీవో బులియా, ఏపీఎం లాజర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమష్టిగా శ్రమిస్తే మండలాభివృద్ధి సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణకుమారి

యద్దనపూడి: గ్రామాల అభివృద్ధికి సమష్టిగా శ్రమిద్దామని ఎంపీపీ పులగం రజనీ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖల పరిధిలోని అభివృద్ధి పథకాలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కృష్ణకుమారి మాట్లాడుతూ అధికారులు గ్రామాల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యాధికారి సుభాషిణి మాట్లాడుతూ నూతన ప్రభుత్వాసుపత్రి నిర్మాణం పూర్తైయిందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిలుకూరి నాగరత్తమ్మ, డిటీ మస్తాన్‌రావు, ఏపీఎం వెంకట్రావు, విద్యుత్‌శాఖ ఏఈ సురేష్, ఏవో ఆదినారాయణ, పశువైద్యాధికారి సురేష్, పీఆర్‌ఏఈ సురేష్, ఏపీఓ రమేష్ బాబు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

● డిప్యూటీ ఈవో శ్రీనివాసులు


రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో శ్రీనివాసులు

కారంచేడు: గతంలో మాదిరిగా కాకుండా ప్రస్తుత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా మంచి ర్యాంకులు సాధిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య, బోధనలున్నాయని పర్చూరు డిప్యూటీ విద్యాశాఖాధికారి ఆర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ఆదిపూడి మొయిన్, అరుంధతీనగర్ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల, యర్రంవారిపాలెంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ అనంతరం వాటి వివరాలను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎంవీ సత్యన్నారాయణ, హెచ్‌ఎం రేణుకాదేవి, స్వాతి, ఆంజనేయులు, మీరావలీ, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్నతరహా పరిశ్రమలకు రుణాలు


లబ్ధిదారులకు రుణాలపై అవగాహన కలిస్తున్న అధికారులు

కారంచేడు: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అర్హతలుండి చిన్న పరిశ్రమలు, కుటీర పరిశ్రమల స్థాపనకు బ్యాంకుల రుణాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రం కారంచేడు వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయ ఆవరణలో కారంచేడు, కుంకలమర్రు, ఆదిపూడి గ్రామాలకు చెందిన ఆరు సచివాలయాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, డ్వాక్రా సిబ్బంది, వీఏఏల సహకారంతో గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక, రుణాల మంజూరు వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం, బ్యాంక్‌ల సంయుక్త సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధిని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు సాయికృష్ణ, అనంతకుమార్, ఐకేపీ ఏపీఎం మధుసూదనరావు, హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఖాశీం, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు, వీఓఏలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీ స్వాధీనం

బల్లికురవ: పర్మిట్ లేకుండా గ్రానైట్ మీటర్, ముడిరాళ్ల శ్లాబులు తరలిస్తే పెనాల్టీలతో పాటు లారీలను సీజ్ చేస్తామని మైన్స్ ఇన్‌చార్జి ఏడీ సురేష్ హెచ్చరించారు. మంగళవారం బల్లికురవ ఈర్లకొండ నుంచి పర్మిట్ లేకుండా అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ లారీని అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

రుణమేళాతో ఆర్థికంగా ఎదగాలి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏపీఎం సుబ్బారావు

చీరాల అర్బన్: మండలంలోని వైఎస్సార్ క్రాంతి పథం, మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో విభిన్న శాఖల సమన్వయంతో మంగళవారం జీవనోపాధి రుణమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఏపీఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆరు బ్యాంకుల ప్రతినిధులు, వీఓఏలు, వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు. కెనరా బ్యాంకు మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ పీఎంఈజీపీ, పీఎంఎఫ్‌ఎంఎఫ్ కింద అర్హులందరికి రుణాలు ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఏపీఎం మాట్లాడుతూ ఈ ఏడాది 7420 మందికి రుణాలు ఇప్పించాలని పీడీ ఆదేశించారన్నారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు గవినివారిపాలెం బ్రాంచి మేనేజర్ యెహోషువా, జాండ్రపేట యూనియన్ బ్యాంకు మేనేజర్, ఈపూరుపాలెం ఎస్‌బీఐ ఫీల్డ్ ఆఫీసర్లు, కెనరా బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు బీమా తప్పనిసరి

● జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి హనుమంతరావు


మాట్లాడుతున్న జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి హనుమంతరావు

పర్చూరు (చినగంజాం): పశువులకు బీమా తప్పనిసరిగా చేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఎం హనుమంతరావు పేర్కొన్నారు. మంగళవారం పర్చూరు రైతు భరోసా కేంద్రంలో ఆశాఖ సిబ్బందితో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. పశు బీమా పథకంలో భాగంగా మండలానికి 450 చొప్పున పర్చూరు, కారంచేడు మండలాల్లో జూన్ 30లోగా 900 పశువులకు బీమా చేయించాలని ఆయన సూచించారు. రూ. 30 వేల విలువ గల పశువులకు రూ.397 మూడేళ్ల పాటు ప్రీమియం చెల్లించాలన్నారు. మిగిలిన 80 శాతం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గొర్రెలు, మేకలు ఒక్కొక్క దానికి రూ.40 చొప్పున చెల్లించి బీమా చేయించాలని సూచించారు. కార్యక్రమంలో పర్చూరు సహాయ సంచాలకులు డాక్టర్ మాధవి, కారంచేడు వైద్యులు డాక్టర్ రవికుమార్, సురేష్, పారా సిబ్బంది, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ ఈసెట్‌కు 412 మంది హాజరు

వేటపాలెం: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీలో జరిగిన ఏపీ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ పరీక్షకు 412 మంది విద్యార్థులు హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో 441 మంది పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 412 మంది హాజరైనట్లు తెలిపారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు


ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

● గడప గడపలో ఏపీ శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

బల్లికురవ: సీం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామం, ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. కాలనీలోని దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కాలనీకి మంచినీరు అందించేందుకు గ్రామ పంచాయతీ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి మిని ట్యాంక్‌ను ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లు, వీధిలైట్లను చైతన్య లాంఛనంగా ప్రారంభించారు. కోట్లాది రూపాయలను లబ్ధి చేకూర్చిన జగనన్నను రాబోయో ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని చైతన్య కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ, కె రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ ధూళిపాళ్ల రామయ్య, మాజీ సర్పంచ్ బండి పుల్లయ్య, మాజీ ఎంపీటీసీ జండ్రాజుపల్లి నాగయ్య, స్థానిక నేతలు చింతల శ్రీనివాసరావు, బండి బుల్లెయ్య, జండ్రాజుపల్లి సిద్దయ్య వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీడీఓ సీహెచ్ కృష్ణ, ఈవోఆర్డీ డీ సుమతి, ఎంఈవో కే రమేష్‌బాబు, గ్రామ పంచాయతీ సెక్రటరీ జీ. సీతామహాలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి


లబ్ధిదారులకు సూచనలు చేస్తున్న అధికారులు

మేదరమెట్ల: మహిళలు ఆర్థికంగా ఎదగడంతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఎంపీడీవో సురేష్‌బాబు పేర్కొన్నారు. కొరిశపాడు మండల కార్యాలయంలో వెలుగు ఆధ్వర్యంలో క్రెడిట్ క్యాంప్ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న అనేక సబ్సిడీ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ డీఆర్‌పీ రవీంద్ర, ఏరియా కోఆర్డినేటర్ కే.రవికుమార్, ఏపీఎం అనూరాధ పాల్గొన్నారు.

మూడు చక్రాల మోటార్ సైకిల్ పంపిణీ


వెంకటేష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న అశోక్‌కుమార్

చీరాల: మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను అందుకున్న లబ్ధిదారుడు మంగళవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌ను కలిసి అభినందనలు తెలిపారు. చీరాల మున్సిపాలిటీలోని వైకుంఠపురంలో దాసరి అశోక్‌కుమార్‌కు ఇటీవల బాపట్లలో మూడు చక్రాల మోటార్ సైకిల్ లబ్ధిదారుడిగా ఎంపికయ్యాడు. మూడు చక్రాల మోటారు సైకిల్‌ను అందుకున్న తర్వాత కరణం వెంకటేష్‌ను కలుసుకుని పుష్పగుచ్ఛం అందించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ కౌలురైతు కార్డులు


కారంచేడులో కౌలు రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ మోహనరావు


మల్లాయపాలెంలో సాగు హక్కుపత్రాలు అందజేస్తున్న కుమారి


వేటపాలెం: మాట్లాడుతున్న ఏవో కాశీవిశ్వనాథ్

కారంచేడు: గ్రామాల్లో 2023–24 సంవత్సరానికిగాను అర్హులైన ప్రతి ఒక్క కౌలు రైతుకు ప్రభుత్వం నుంచి కౌలురైతు గుర్తింపు కార్డులు మంజూరు చేయిస్తామని పర్చూరు సబ్‌డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు పీ మోహనరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన కారంచేడులో నిర్వహించిన కౌలు రైతుల అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ కార్డులు ఉండటం వలన పంటల నష్టపరిహారం, రాయితీలపై విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, బ్యాంకు రుణాలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. వీటి వలన రైతులకు ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఈ కార్డులు కేవలం 11 నెలలు మాత్రమే ఉపయోగంలో ఉంటాయన్నారు. పీఎం కిసాన్, ఈకై వైసీలు వెంటనే చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిటీ పీ సుశీల, వైస్ ఎంపీపీ యార్లగడ్డ సుబ్బారావు, ఏఓ కే సుధీర్‌బాబు, వీహెచ్‌ఏలు, రైతులు, కౌలురైతులు పాల్గొన్నారు.

పంటసాగు హక్కు పత్రాలు పొందాలి..

బల్లికురవ/జే.పంగులూరు/మేదరమెట్ల: కౌలు రైతులందరూ పంట సాగు హక్కు పత్రాలను పొందాలని ఏవో శ్రీనివాసరావు సూచించారు. కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామంలో కౌలు రైతులకు పంటసాగు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రతి కౌలు రైతు తప్పనిసరిగా కౌలు కార్డులను తీసుకోవాలని, భూ యజమానులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పంట సాగు హక్కు పత్రాలను ఇప్పించాలన్నారు. కార్యక్రమంలో వీఆర్‌వో నరశింహారావు, పంచాయతీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

■ జే.పంగులూరు మండల పరిధిలోని అలవలపాడు, టీ కొప్పెరపాడు గ్రామాల్లో ఏవో సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కౌలు రైతు గుర్తింపు కార్డులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ పొలం కౌలుకు తీసుకొని వేసే ప్రతి రైతుకు కౌలు రైతు గుర్తింపు కార్డు ఉండాలన్నారు.


జే.పంగులూరు: సమావేశంలో మాట్లాడుతున్న ఏవో సుబ్బారెడ్డి

■ కౌలు రైతులంతా సాగు హక్కు పత్రాలు పొందాలని బల్లికురవ ఏవో ఎస్పీపీ కుమారి తెలిపారు. వేమవరం, మల్లాయపాలెం గ్రామాల్లో కౌలు రైతులకు సాగు హక్కు పత్రాలపై అవగాహన సదస్సు నిర్వహిచారు. సదస్సులో వీఆర్‌వోలు పూర్ణిమా, రత్నం రాజు, వీఏఏలు వెంకటేష్, ఎస్కే సుభాని పాల్గొని మాట్లాడారు.

కౌలు రైతులు అన్ని పథకాలకు అర్హులు..

వేటపాలెం: సీసీఆర్‌సీ (కౌలు గుర్తింపు కార్డులు) పొందిన రైతులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలకు అర్హులవుతారని మండల వ్యవసాయ అధికారి ఐ కాశీవిశ్వనాథ్ తెలిపారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద కౌలు రైతులకు అవగాహన సమావేశం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే కమిటీ చైర్మన్ బీ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కే శివలీల, వీఆర్‌ఓ డీ సత్యనారాయణ, వీఏఏ టీ వినోద్, సచివాలయం కన్వీనర్లు గవిని వెంకట్రావు, పులి సోమయ్య రైతులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వృద్ధుడు మృతి

చీరాల రూరల్: చీరాల రైల్వే ప్లాట్‌ఫాంపై గుర్తు తెలియని 70 సంవత్సరాలు వయస్సు కలిగిన వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుందని జీఆర్పీ ఎస్సై సీహెచ్. కొండయ్య తెలిపారు. మూడో నెంబర్ ప్లాట్‌ఫాంపై ఉన్న ప్రయాణికుల షెడ్డునందు వృద్ధుడు మృతి చెందాడనే సమాచారంతో వెళ్లి పరిశీలించగా ఎటువంటి సమాచారం అభించలేదని చెప్పారు. మృతుడు శరీరంపై ఎరుపు తెలుపు నిలువు గీతలుగల నిండు చేతుల చొక్కా, తెలుపు రంగుపంచ ఉన్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

యద్దనపూడి ఎంఈవో–2గా గోపి


గోపిని సత్కరిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

యద్దనపూడి: మండల విద్యాశాఖ అధికారి–2గా చిలుకూరి గోపి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈవో పుల్లెల సుబ్రహ్మణ్యేశ్వరరావు, డైట్ లెక్చరర్లు, పలువురు టీచర్లు, నూతన ఎంఈవోను కలిసి అభినందించారు. బాధ్యతలు స్వీకరించిన గోపి మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రావి శ్రీనివాసరావు, శ్యామ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

సబ్సిడీ యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం


పంగులూరులో మాట్లాడుతున్న ఎంపీడీవో రామాంజినేయులు

బల్లికురవ: ప్రభుత్వం పీఎం ఈజీపీ, పీఎంఎఫ్‌ఎమ్‌ఈల ద్వారా 35 శాతంపై అందజేసే యూనిట్లపై అర్హులు దరఖాస్తు చేసుకోవాలని బల్లికురవ ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ సుకుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ కేపీ కార్యాలయంలో క్రెడిట్ క్యాంప్ నిర్వహించారు. రెండు పథకాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 35 శాతం, ఇతరులకు 25 శాతం సబ్సిడీ వర్తిస్తుందని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణం మంజూరు చేస్తామని మేనేజర్ వివరించారు. క్యాంపులో వైఎస్సార్ కేపీ ఏపీయం సురేంద్రబాబు, పశువైద్యాధికారి పీ.మహేశ్వరరావు, ఏపీజీబీ ఫీల్డ్ ఆఫీసర్ చైతన్య, సీసీలు ప్రమీల శోభన్‌బాబు పాల్గొని మాట్లాడారు.

జే.పంగులూరు: మండల పరిధిలోని పంగులూరు వెలుగు కార్యాలయంలో ఎంపీడీవో రమాంజినేయులు, ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో క్రెడిట్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధ్యక్షుడు ఆర్ వెంకటసుబ్బారావు, నాయకులు ఆదిరెడ్డి, అజిల్ పాల్గొన్నారు.

నేడు చినగంజాంలో యోగా డే

చినగంజాం: అంతర్జాతీయ యోగా డే పురస్కరించుకొని 21వ తేదీ సాయంత్రం 5 గంటలకు చినగంజాం భావన్నారాయణస్వామి యోగా శిక్షణ కేంద్రంలో యోగా డే ర్వహించనున్నట్లు శిక్షణ కేంద్రం నిర్వాహకులు వీవీ రామానుజం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవానికి ముఖ్య అతిథులుగా హిమాలయ ధ్యానయోగి ఏంజల్స్ సురేష్ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

చీరాల అర్బన్: రైలు నుంచి జారిపడి గుర్తుతెలియని వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన మంగళవారం చీరాల స్వర్ణ గేటు సమీపంలో చోటుచేసుకుంది. మంగళవారం మధ్యాహ్నం తిరుపతి–పూరీ రైలులో ప్రయాణిస్తున్న గుర్తుతెలియని వ్యక్తి చీరాల స్వర్ణగేటు సమీపంలో రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. స్థానికులు సమాచారం అందించడంతో 108 సిబ్బంది క్షతగాత్రుడిని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కాళ్లతో పాటు శరీరంలో కొన్ని చోట్ల తీవ్ర గాయాలయ్యాయి. టంగుటూరు నుంచి అనకాపల్లి వరకు తీసుకున్న టిక్కెట్ అతని వద్ద లభించింది.

వృద్ధుడి నిర్బంధంపై కేసు

చీరాల: మండలం గవినివారిపాలెంలో వృద్ధుడిని దౌర్జన్యంగా నిర్బంధించిన ఘటనపై ఈపూరుపాలెం పోలీసులు మంగళవారం ఇద్దరిపై కేసు నమోదు చేశారు. చీదరబోయిన చిన్నా అనే వృద్ధుడిని అతడి పొలం వైపు రాకుండా చీదరబోయిన సింగయ్య, చీదరబోయిన శ్రీనివాసరావులు నిర్బంధించి బయటకు వస్తే చంపేస్తామని బెదిరించారన్నారు. ఈ క్రమంలో బాధితుడు చిన్నా సోమవారం రాత్రి ఈపూరుపాలెం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జనార్దన్ తెలిపారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

చినగంజాం: మున్నం వారిపాలెం ప్రాథమిక పాఠశాలలో దాతలు సమకూర్చిన నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. రూ.10 వేలు విలువ చేసే 400 నోట్ పుస్తకాలను, పలకలు, పెన్నులు దాత పల్లపోలు ఉమామహేష్ ఇచ్చిన మెటీరియల్‌ను తండ్రి శ్రీహరి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం మల్లారెడ్డి, ఎస్ చంద్రశేఖర్, పి హిమవంతేశ్వరి, ఎస్ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.